మీ గళం.. మా కలం...
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :364 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 03-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం..

### ప్రధాని, సీఎం రేవంత్ సహా పలువురి శుభాకాంక్షలు



ప్రజలంతా కలిసి కట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ ఏర్పడి పదకొండేళ్ళు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతోంది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు సీఎం.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. యువ రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని.. ఆర్థిక, సాంకేతిక, పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని చెప్పారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి మార్గంలో ముందుకుసాగాలని ఆకాంక్షించారు రాష్ట్రపతి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని మోదీ. జాతీయ పురోగతికి తెలంగాణ కృషి చేసిందన్నారు. తెలంగాణ ప్రజల జీవన సౌలభ్యాన్ని పెంచేందుకు.. దశాబ్ద కాలంగా ఎన్డీఏ అనేక చర్యలు చేపట్టిందన్నారు ప్రధాని మోదీ.ు పదకొండేళ్ల క్రితం మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీ నాయకత్వంలో.. తెలంగాణ రాష్ట్రం పురుడుపోసుకుందన్నారు రాహుల్‌గాంధీ. కోట్ల మంది ప్రజల ఆశలు, కలలకు కాంగ్రెస్ ఒక రూపాన్ని ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ అమరవీరులకు నివాళులు అంటూ ట్వీట్ చేశారు రాహుల్.

## కేసీఆర్ విజ్ఞప్తిని అంగీకరించిన కాళేశ్వరం కమిషన్..



కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమిషన్ బ్యారేజ్ డిజైన్, నిర్మాణం, క్వాలిటీపై దర్యాప్తు చేసింది. పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులను విచారించింది. వీరంతా సీఎం సమక్షంలోనే నిర్ణయాలు జరిగాయని తెలపడంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారు అధికారులు.. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీష్‌రావుకు కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. వీరితో పాటు గతంలో 2లో

## రఘునందన్‌రావు మాస్ వార్నింగ్



సిద్దిపేట: హిందువుల వంనోబ,ా వాలనం గౌరవించాల్సిన ముస్లింలు గోవధ చేస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఇవాళ(సోమవరం) సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలో ఓ వర్గం చేతిలో గాయపడి చికిత్స పొందుతున్న బజరంగ్‌దళ్ నాయకులు రాజారాంను ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రతి బక్రీద్ పండుగ వచ్చినప్పుడు దాడులు, గోవధ చేయడం ఆనవాయితీగా మారిందని చెప్పారు ఎంపీ రఘునందన్ రావు. ఈ దేశంలో మెజార్టీ ప్రజలు గౌరవిస్తున్న గోమాత విషయంలో వారు మానవత్వంతో ప్రవర్తించాల్సిన అవసరం ఉందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఎంతసేపు మర్యాదగా ఉన్నప్పటికీ కావాలని కొంతమంది వ్యక్తులు కవ్వింపు చర్యలకు పాల్పడటం సరికాదని చెప్పుకొచ్చారు. గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి సంఘటన జరిగిందని గుర్తుచేశారు. చట్టం ప్రకారం పోలీసులు వారి పని చేయాలని, ఒక వర్గానికి వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు సరిగా విధులు నిర్వహించక పోవడంతోనే హిందూ సంఘాల నాయకులు గోవులను రక్షిస్తున్నారని తెలిపారు ఎంపీ రఘునందన్ రావు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆ ఎమ్మెల్యే బంపర్ ఆఫర్.



.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్ద ఎవరైనా లంచం తీసుకున్నా%ొ% ఇచ్చిన వారి వివరాలు తనకు తెలియపరిస్తే 25 వేల రూపాయలు కానుక ఇస్తానని %మీూా% నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించారు. అంతేకాదు సొంత పార్టీ కార్యకర్తలైనా, అధికారులైనా, ఎవరైనా సరే పేద ప్రజల వద్ద లంచం తీసుకున్నట్లు తెలిస్తే వారిపై కఠినచర్యలు ఉంటాయని కేసులు నమోదు చేయడంతో పాటు పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు.వరంగల్ పశ్చిమ నియోజక వర్గం పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు.. వారంతా ఆనందంతో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న సమయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఇండ్లు మంజూరు చేస్తామని, బిల్లులు ఇప్పిస్తామని నమ్మించి మీ వద్దకు ఎవరైనా బ్రోకర్లు పైరవీ కారులు వస్తే వాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని లబ్ధిదారులకు సూచించారు.. ఎవరైనా లంచం తీసుకున్నట్లు తెలిస్తే వారిపైన కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.లంచం తీసుకున్న వారి వివరాలు తనకు తెలియపరిస్తే వారికి 25 వేల రూపాయల కానుక ఇస్తానని ప్రకటించారు.. ప్రతి పేదవాడికి ఉచితంగా ఇళ్ళు కట్టించాలనేదే ప్రభుత్వ సంకల్పమని ఇల్లు లేని ప్రతి ఒక్కరు ఇల్లు కట్టుకోవాలి.. తప్ప దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యలు సొంత పార్టీలోని కొందరు దళారులు, బ్రోకర్లకు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి..వారిపైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేయడంతో అది అలాంటి అక్రమార్కులకు వెన్నులో మనకు పుడుతుంది.

## సీఎం రేవంత్ రెడ్డికి హరీష్‌రావు మాస్ సవాల్



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ రాజీలేని పోరాటం చేసి తెలంగాణ సాధించారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ ఆవిర్భావ వేడుకలు జరుపుకునేవారమా అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే కొంతమంది కాంగ్రెస్, బీజేపీ నేతలు పారిపోయారని ఎద్దేవా చేశారు. బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆ సమయంలో రాజీనామా చేయమంటే ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రాజీనామా చేయని నేతలు ఈరోజు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు హరీష్‌రావు. తెలంగాణ భవన్‌లో ఇవాళ(జూన్2) రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భగా మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. తెలంగాణను కేసీఆర్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపితే.. రేవంత్‌రెడ్డి అబద్దాల్లో అగ్రగామిగా నిలిపారని మండిపడ్డారు. తెలంగాణ అక్కాచెల్లెళ్లను రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహిళలకు రూ.21వేల కోట్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చినట్లు నిరూపించాలని సీఎం రేవంత్‌రెడ్డికి హరీష్‌రావు సవాల్ చేశారు. రూ.21వేల కోట్ల జీవో చూపించి రేవంత్‌రెడ్డి నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని హరీష్‌రావు ఛాలెంజ్ చేశారు. రైతులు ధాన్యం కుప్పలపై మరణిస్తే.. రేవంత్‌రెడ్డి అందాల పోటీల్లో మునిగి తేలారని విమర్శించారు. రైతు రుణమాఫీ ఈ రోజుకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు హరీష్‌రావు.మార్చి 31వ తేదీ వరకు రైతులందరికీ రైతుబంధు వేస్తామన్నారని...ఇప్పటికీ ఇంకా రైతులందరికీ రైతు భరోసా ఎందుకు ఇవ్వట్లేదని నిలదీశారు. కాళేశ్వరం ద్వారా 20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు స్థిరీకరణ జరిగిందని మీ ఇంజనీర్లే నివేదిక ఇచ్చారని తెలిపారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్‌రెడ్డి చెప్పడం సరికాదని హరీష్‌రావు పేర్కొన్నారు.

## కవిత లేడీ మాఫియా డాన్..



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. బీఆర్ఎస్ బీజేపీ పొత్తు పెట్టుకుంటుందని కవిత అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను బీఆర్ఎస్, బీజేపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కవిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత బీజేపీ వదిలిన బాణమని హాట్ కామెంట్స్ చేశారు. ఇవాళ(సోమవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మధుయాష్కీ గౌడ్ మాట్లాడారు. తెలంగాణకి కవిత కాంట్రిబ్యూషన్ ఏంటని నిలదీశారు మధుయాష్కీ గౌడ్. అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవటానికే కవిత తన తెలంగాణ జాగృతి సంస్థని బలోపేతం చేస్తోందని మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ఆదేశాల మేరకే కవిత పనిచేస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని అన్నారు. తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని ఆరోపించారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని చెప్పినా కవిత.. ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టాలని డిమాండ్ చేశారు మధుయాష్కీ గౌడ్. కవిత లేడీ మాఫియా డాన్ అని మధుయాష్కీ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత చేయని దందా లేదని... చేయని స్కాం లేదని ఆరోపించారు. బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని ఎద్దేవా చేశారు. కేసుల నుంచి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరమని అన్నారు. కవిత చాలా

# సంపాదకీయం

రాష్ట్రంలో ఉన్నత విద్యారంగం గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టుపట్టిపోయింది. ఆ ఫలితాల్ని ఇప్పుడు రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితుల నుంచి ఉన్నత విద్యారంగాన్ని ప్రక్షాళన చేసే పనిలో రాష్ట్ర ప్రభుత్వం తలమునకలై ఉంది. బ్రిటీష్ పాలన నుంచి ఈ రాష్ట్రంలో విజయవంతంగా నడుస్తున్న చరిత్ర కలిగిన ఎయిడెడ్ కళాశాలల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసింది. యూజీ అధ్యాపకుల్లో తమకు ఇష్టమైన కొందరిని తీసుకెళ్ళి డిప్యుటేషన్ మీద యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల టీచింగ్‌లో నియమించారు. ఏపీ యూనివర్సిటీల చట్టం, అకడమిక్ సెనేట్ల నియమావళిని పట్టించుకోలేదు. పైగా ఈ అధ్యాపకుల్ని ఎన్ఐఆర్ఎఫ్, నాక్ కమిటీల ముందు ప్రొఫెసర్లుగా చూపించారు. అప్పటి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆ శాఖ మంత్రి ప్రమేయం లేకుండా మొత్తం ఉన్నత విద్యారంగంలో ఆధిపత్యం చలాయించారు. ఆయన ముఖ్యమంత్రికి బంధువు కావడంతో రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి పరిధిలో విధులు నిర్వహించే ఏ వ్యక్తీ నోరు మెదప లేదు. ఈయనకి తోడు విజయసాయిరెడ్డి దన్నుతో అప్పటి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి తన ఇష్టానుసారం వ్యవహరించారు. ఎయిడెడ్ అధ్యాపకుల్ని విశ్వవిద్యాలయంలోకి తీసుకొచ్చి గందరగోళం సృష్టించారు. మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీ నుంచి ఇద్దరు జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి బదిలీ మీద తీసుకొచ్చారు. వీరికి మచిలీపట్నంలో ఒక్కొక్కరికీ పది మంది చొప్పున పిహెచ్.డి. పరిశోధకులు కూడా ఉన్నారు. ఈ నిర్ణయం ముమ్ముందు సహాయక ఆచార్యుల ఉద్యోగాల భర్తీలో ఓపెన్ కేటగిరీ పోస్టుల రోస్టర్ పాయింట్లకి అడ్డంకిగా మారుతుంది. దీంతో ఆశావహులు న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తారు. వీటిని ఇప్పటికైనా సంస్కరించకపోతే రాష్ట్రం మొత్తం భర్తీ ప్రక్రియకు ముప్పు వాటిల్లుతుంది. ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవినీతి కార్యకలాపాల మీద ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టనున్నట్టు హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేష్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలిలో ప్రకటించారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి అవినీతి దారిలో అడ్డగోలుగా వెళ్ళారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ ముఖ్యమంత్రి ఓఎస్డీ ధనంజయరెడ్డి సతీమణిని కూకట్‌పల్లి జేఎన్టీయూ నుంచి తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగంలోకి సరాసరి ప్రొఫెసర్‌గా నియమించేశారు. ఇవన్నీ యూజీసీ, ఏపీ యూనివర్సిటీ చట్టాన్ని ధిక్కరించడమే కాకుండా, ఉన్నత విద్య, పరిశోధన విలువల్ని మంటగలపడమే అవుతుంది. ప్రభుత్వం మొత్తంగా మకిలిని కడిగితేనే ప్రక్షాళన జరిగినట్టు. లేకుంటే గత ప్రభుత్వ అవినీతి, అక్రమ మరకల మీద రంగులు పూసినట్టవుతుంది. వైసీపీ ప్రభుత్వ తప్పిదాల మీద విచారణ జరిగితీరాలి. అప్పుడే ఉన్నత విద్యావంతులయిన మేధావులు, నిరుద్యోగులు సంతృప్తి వ్యక్తం చేస్తారు. విజయనగరం జేఎన్టీయూ నుంచి ఒక అధ్యాపకుడిని డిప్యుటేషన్ మీద తీసుకొచ్చి జవాబు పత్రాల వాల్యుయేషన్ ఇన్‌చార్జిగా నియమించారు. అతనితో వాల్యూయేషన్, రీ వాల్యూయేషన్లలో చాలా తప్పులు చేయించారని వర్సిటీ వర్గాల్లో తీవ్రప్రచారం జరిగింది. ఐపీఎస్ అధికారి సంజయ్ ఎంటెక్ పరీక్షలను వేరే వ్యక్తులతో పరీక్షలు రాయించి, ప్రథమశేణి మార్కులతో ఆయనను పాస్ చేశారు. అంతేగాక వీసీ ప్రసాదరెడ్డి పాలనకు వ్యతిరేకంగా ఉన్న విద్యార్థి నాయకుల్ని ముందస్తు అరెస్టులు చేయించి, స్నాతకోత్సవంలో అతిరథ, మహారథుల సమక్షంలో సంజయ్‌కి డిగ్రీ ప్రదానం చేశారు. ఇటువంటి అతిక్రమణలు ఇంకా ఎన్నో ఉన్నాయి. ఈ ఘటనలన్నీ గత ప్రభుత్వంలో మీడియాకి ఎక్కాయి. అయినా అప్పటి ప్రభుత్వం వీటిని లెక్కచేయలేదు. అప్పటి పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎగ్జామినేషన్ డీన్, ప్రస్తుత ప్రభుత్వంలో గత ఏడాది జూలైలో ఒక యూనివర్సిటీకి ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగాన్ని ఇప్పటి వరకు పట్టిపీడిస్తున్న సమస్యల్ని పరిష్కరించి, వర్సిటీల ప్రక్షాళనకు ప్రభుత్వం వెళ్లవలసి ఉంది. గత ప్రభుత్వ తప్పిదాల్ని వెలికితీసి, వాటిని సరిచేయాలి. రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ వంటి సమస్యల్ని ముందుగానే నివారించాలంటే ఇవన్నీ జరగాలి. లేకుంటే విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగ ప్రకటనలన్నీ న్యాయస్థానాల్లో అపరిష్కృతంగా మిగిలిపోతాయి. 2017, 18 సంవత్సరాల్లో తెలుగుదేశం ప్రభుత్వం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి కూడా ఉద్యోగాల భర్తీ నిలిచిపోవడానికి ఈ తప్పిదాలే కారణం. ఇప్పటికీ ఈ కేసులు సుప్రీంకోర్టులో కొనసాగుతున్నాయి.

## కేసీఆర్ విజ్ఞప్తిని అంగీకరించిన కాళేశ్వరం కమిషన్..

కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్‌కు కూడా సమన్లు ఇచ్చింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్‌రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరుకావాలని నోటీసులలో వెల్లడించింది. అయితే, జూన్ ఐదో తేదీకి బదులు 11న విచారణకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని మార్చింది. దీంతో కేసీఆర్ ఈనెల 11న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. కాగా.. కేసీఆర్‌కు నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ నేతలు ఫైర్ అవుతున్నారు. కక్షపూరిత చర్యల్లో భాగంగానే కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటూ పేర్కొంటున్నారు.

## కవిత లేడీ మాఫియా డాన్..

స్కాములు చేసిందని ఆరోపించారు. జీఎస్టీ, దొంగ నోట్ల స్కాముల్లో కవిత భాగస్వామి అని సంచలన వ్యాఖ్యలు చేశారు మధుయాష్కీ గౌడ్. కవిత జాగృతి సంస్థపై విచారణ చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని మధుయాష్కీ గౌడ్ కోరారు. జాగృతి సంస్థ అవినీతి సంస్థ అని ఆరోపించారు. రాజీవ్ ప్రతాప్ కేంద్రమంత్రిగా స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తామని రూ.800 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. జాగృతి కోసం ఫీనిక్స్ లాంటి సంస్థల నుంచి కవిత డబ్బులు వసూల్ చేశారని ఆక్షేపించారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీనేనని ఆరోపణలు చేశారు. కవిత ఏ వ్యాపారంలో కోట్ల రూపాయలు సంపాదించిందని మధుయాష్కీ గౌడ్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



ధర్మసాగర్ జూన్ 2 (నమస్తే హైదరాబాద్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని 19 గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం యువతి యువకులు గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజకీయ నాయకులు సోమవారం జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సదానందం మాట్లాడుతూ అనేక పోరాటాలతో ఏర్పట్ల తెలంగాణ ఎందరో అమరులయ్యారని వారి త్యాగఫలమే ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అన్నారు. అవును ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వ అధికారులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రం ప్రారంభం



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** మండల కేంద్రంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంలో ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రం ఏర్పాటు చేయటం హర్షనీయం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంలో ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రం ఏర్పాటు చేయటం హర్షనీయం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్‌లో రైతులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. మార్కెట్‌కు వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ చామంతి, మార్కెట్ కార్యదర్శి అనిల ఏవో నాగేశ్వరరావుపార్టీ మండలాధ్యక్షుడు నరేశ్, పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, డైరెక్టర్లురాపాక సోమేశ్ ఏఈఓ వెంకట్ రెడ్డి జనార్ధన్ కందుకూరి లక్ష్మయ్య రాముకార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

### అమర వీరుల ప్రాణఫలం తెలంగాణ అవతరణం







**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 2:** మండల కేంద్రం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం రోజు ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దయానంద్,మండల పరిషత్ కార్యాలయంలో శేషు కుమార్,పోలీస్ స్టేషన్లో ఎస్సై రుద్ర క్రాంతి, సహకార సంఘంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శ్రీనివాస్, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ శ్రీజ వ్యవసాయ మార్కెట్లో వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తమ తమ కార్యాలయంలో జాతీయ జెండాఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ అవతరణం

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలం, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అవతరించిందని అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులందరికి నివాళులు అర్పించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, కాశినాథ్ యాదవ్, జి.ప్రభాకర్, రాజేష్ చంద్ర, పోశెట్టిగౌడ్, షౌకత్ అలీ మున్నా, శేఖర్ రెడ్డి, జగదీష్, సంగమేష్, అగ్రవాసు, సత్యనారాయణ, ఫారూఖ్, ఖలీమ్, మహేష్, బషీర్, అశోక్, వాలి నాగేశ్వరరావు, రఘు, రవీందర్, రాజుగౌడ్, మీసాల జానయ్య, పుల్లయ్య, సంపత్, రాజ్యలక్ష్మి, అరుణ, సౌందర్య, షేక్ బీబీ, పుట్టం దేవి, వల్లి రమణ, జబీన్, సరిత తదితరులు పాల్గొన్నారు.



# జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## గుడిపాటి సైదులు సింగిల్ విండో చైర్మన్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 2:** రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ జెండా జెండా ఆవిష్కరించారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాల బస్తాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలానికి 3 టన్నులు జీలుగ విత్తనాలు వచ్చినట్లు తెలిపారు. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా మొత్తం ధర రూ. 4275 ఉండగా, 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా, రైతు రూ. 2137 చెల్లించాలన్నారు. మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి విత్తనాలు తీసుకోవాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఏడిఏ బాలకృష్ణ, ఏఈఓ సృజన, సొసైటీ వైస్ చైర్మన్ మొడెం శ్రీలత, సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు యాదగిరి, మజీద్, బిక్షం రెడ్డి, రామ నరసమ్మ, ఈదప్ప, యాకయ్య, రవీందర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపార. అనంతరం బాలనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంకల్ప బలమే ఆయుధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్ల తన పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని. అన్ని రంగాల్లోని కూడా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది అనడంలో అతిశయోక్తి లేదని ఇందుకు కెసిఆర్ శాంతిభద్రతల విషయంలో కానీ, నీటి ప్రాజెక్టులు, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ,సంక్షేమ కార్యక్రమాలు ఇలా అన్ని రంగాల్లోని రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి ,పండాల సతీష్ గౌడ్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**నాగారం,నమస్తే హైదరాబాద్:(జూన్ 02)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నాగారం మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.హరి కిషోర్‌శర్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మారయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎం.ఐలయ్య, ఎమ్మార్సీలో ఎంఈవో వాసం ప్రభాకర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కష్ణకాంత్, పీఆర్ కార్యాలయంలో డీఈఈ బాబురావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హర్షవర్ధన్, విద్యుత్ కార్యాలయంలో ఏఈఈ మహేంద్రకుమార్, పశువైద్యశాలలో డాక్టర్ బత్తుల రవి, కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్యలు జాతీయజెండాలను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యాదర్శులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేసి, రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ షాహిన్‌బేగం, పీఆర్ఏఈఈ మహేష్, కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నర్సింహ్మారెడ్డి, గుంటకండ్ల ముకుందారెడ్డి, నాతి వీరమల్లు, బయ్యం వెంకన్న, వెంకటబిక్షం, రాంమూర్తి, పానుగంటి నర్సింహ్మారెడ్డి, ఎల్మకంటి సోమన్న, బాలక్రిష్ణ, వలీ, సాయి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ కార్యాలయాల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సి ఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు




**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్) :** ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేయించి సి ఐ కి శాలువ తో సత్కరించి పూల గుచ్ఛాన్ని బహుకరించారు. అనంతరం సి ఐ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి సి ఐ ముత్తు యాదవ్ ధన్యవాదాలు తెలియచేశారు. కూకట్ పల్లిలో ప్రజా సంక్షేమం, శాంతి భద్రతలు కాపాడడంలో నా బాధ్యతను ఎల్లవేళల నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా సి ఐ ముత్తు యాదవ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విప్పిన్, నర్సింగ్ రావు, గోపిశెట్టి, కిట్టు, అరుణ్, సాయి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన తెలంగాణ సాధిద్దాం కొత్తగట్టు మల్లన్న



**సూర్యాపేట జిల్లా. తిరుమలగిరి( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :** తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజున సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో తిరుమలగిరి లోని పూలే-అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న మాట్లాడుతూ ఈ రోజు ఏర్పడిన తెలంగాణ కేవలం అనేక మంది అమరుల త్యాగాల ఫలితమే అని అన్నారు. అలాగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ద్వారా మాత్రమే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయిందని పేర్కొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే ఈ రోజు కేవలం భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించుకున్నామని బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ వర్గాలు అందరూ కలిసి మరో ఉద్యమం చేసి బహుజన తెలంగాణ సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగన్న , ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి పార్టీ నాయకులు కందుకూరి సోమన్న , %దీ=ూ% పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ , బి సి సంక్షేమ సంఘం నాయకులు తన్నీరు రాంప్రభు, సిపిఐ పార్టీ నాయకులు ఎల్లంల యాదగిరి , ప్రజా నాట్యమండలి నాయకులు బూర్గుల ప్రభాకర్ , పద్మశాలి సంఘం నాయకులు సోమయ్య , రాములు , చాకలి ఐలమ్మ రజక సంఘం నాయకుడలు బిక్షం , మరియు మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు రహ్మాన్ అలి , బాబు , వెంకన్న , సతీశ్ , గిరి తదితరులు పాల్గొన్నారు.



# ఘట్కేసర్ మున్సిపాలిటీలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**ఘట్కేసర్ జూన్ 2 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ ఆఫీసులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్ భాస్కర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ కవిత, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) :**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పల్ల సుందర్ రాం రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, బి ఆర్ఎస్ పార్టీ అధినేత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి





రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసుకున్నాం. ఆనాతి కాలంలో మరింత ప్రగతిని సాధించాలి, ప్రజల జీవన విధానం గుణత్మకంగా సాగే దిశగా ప్రభుత్వం పాలన ఉండాలి అని పేర్కొన్నారు. అనంతరం కామరెడ్డి గూడెం ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమర వీరులకు స్థూపానికి నివాళులర్పించి . గొల్లపల్లి స్టేజి వద్ద తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శాంతియుతంగా పార్లమెంటరీ పదంలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు.

ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ. పదేండ్ల అనంతి కాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నామని తెలిపారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలన ప్రాధాన్యాతాలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాస నింపాలని స్పష్టం చేశారు. తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ. పాడి పంటలతో వర్ధిల్లుతూ. రైతులు సంపద కులాలు సకజనులు జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాయకులు, గ్రామ నాయకులు, గ్రామ అధ్యక్షులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

## ఘట్కేసర్ మండల కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**ఘట్కేసర్ జూన్ 2 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల రెవెన్యూ ఆఫీసర్ రజిని జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్, ఆర్ ఐ లు సాయిరాం, కావ్య, జూనియర్ అసిస్టెంట్లు, ఎమ్మార్వో సిబ్బంది పాల్గొన్నారు.

## ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**ఘట్కేసర్ జూన్ 2 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్హెచ్ఓ పరశురాం ఆధ్వర్యంలో ఏఎస్ఐ మహేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శేఖర్, ప్రభాకర్ రెడ్డి, సాయికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి !

**నమస్తే హైదరాబాద్ :** అర్హులైన నిరుపేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలాన్ని కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని పట్టణంలో సిపిఐ కార్యాలయం నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో నిరసన చేపట్టి తహశీల్దార్ వి .లావణ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వంలో నిరుపేదలకు చాలీచాలని స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకునేందుకు వీలు లేకుండా నగదు ఇవ్వడం జరిగింది అని, ఆ సమయంలో మేము అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క నిరుపేదలకు న్యాయం జరిగేలా స్థలాన్ని కేటాయించి కట్టుకునేందుకు వీలుగా డబ్బులు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్న పేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం సరైనది కాదని ఆయన అన్నారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి. బాలకోటయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెలల గడుస్తున్న ఎందుకు అమలు చేయడం లేదో కూటమి ప్రభుత్వం నాయకులు పేదలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అయన అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని రాష్ట్ర అభివృద్ధి చేయడానికి ఎటువంటి నగదు మిగల్చలేదని చెప్పిన నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎలా



నెరవేరుస్తారు అని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన ప్రశ్నించారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టుకునేందుకు అవసరమైన ఇసుక, సిమెంటుతో పాటు అవసరమైన వాటిని ఉచితంగా అందించాలని ఆయన కోరారు. గతంలో టిడిపి ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించినప్పుడు టిడ్కో ఇళ్ళను లబ్ధిదారులకు అందించే వరకు గలమెత్తి పోరాడింది సిపిఐ పార్టీనేనని ఆయన అన్నారు. ఇప్పటికే పలుమార్లు నిరుపేదలకు ఇల్లు కేటాయించాలని సబ్ కలెక్టర్ కి అర్జీలు ఇవ్వడం జరిగిందని వెంటనే వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి, వై ఆనందమోహన్, నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, సిపిఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, కోటేశ్వరరావు, చేపూరి దుర్గాప్రసాద్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పడిన బాపట్ల అసోసియేషన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు....





**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావులి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘానికి ఎన్నికలు నిర్వహించబడినవి. బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించబడిన ఎన్నికల సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడిన సందర్భంగా ఇప్పటి వరకూ తాను నిర్వహించిన బాపట్ల అసోసియేషన్ అధ్యక్షుని హెూదాతో పాటు కమిటీ మొత్తానికి ఎన్నికలు నిర్వహించి సరికొత్త ఉత్తేజాన్ని నింపుతూ సమర్ధత సామర్థ్యం కలిగిన నూతన కమిటిని ఎన్నుకోవటం సంతోష దాయకం అని తెలియ జేశారు. పదవులు పొందిన వారు అలంకార ప్రాయానికి మాత్రమే అనుకోకుండా మాజీ సైనికుల మరియు కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం పాటుపడాలి

## జూన్ 04 - వెన్నుపోటు దినం" గా పాటిద్దాం! ప్రజల్ని మోసం చేసిన ప్రభుత్వాన్ని నిలదీద్దాం : నంబూరు శంకర్రావు




**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు "నాలుగు రోడ్ల కూడలి" వద్ద నేడు 10 గంటలకు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సోమవారం పిలుపునిచ్చారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి, ప్రకటించిన పథకాలను అటకెక్కించి, ప్రజలకు "వెన్నుపోటు" పొడిచిన ప్రభుత్వ విదానానికి నిరసన వ్యక్తం చేద్దాం అన్నారు. ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్ని మభ్యపెట్టి, గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయకుండా ప్రజల్ని "వెన్నుపోటు" పొడిచిన చంద్రబాబు ప్రభుత్వ మోసపూరిత విధానానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, నియోజకవర్గ కేంద్రాల్లో "నిరసన కార్యక్రమాలు" చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు "జూన్ 04 న - వెన్నుపోటు దినం" కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద జూన్ 04 బుదవారం నాడు ఉదయం 10 గంటలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళి అర్పించి, అనంతరం క్రోసూరు తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేస్తామన్నారు. పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు.

# పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలో జాతీయ జెండాను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ జెండాను ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా తెలంగాణ అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది,నాయకులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల త్యాగం, ఉద్యమ నేత కేసిఆర్ అకుంఠిత దీక్ష సాహసం ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్, నిర్మల, ప్రభు,సతీష్,శంకర్ గౌడ్,కిరణ్,సావిత్రి, సరస్వతి,వాణి, కళ్యాణి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఘనంగా జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతోమంది తెలంగాణ అమరవీరులు బలిదానం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్నారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు సాకారం అయ్యేలా పనిచేయడానికి తాను కట్టుబడి ఉన్నానని వారు తెలిపారు..

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,అనుబంధ సంఘాల, నాయకులు, పార్టీ శ్రేణులు, స్థానిక కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి) :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కార్యాలయం లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని, అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ ఆవిష్కరించి, అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. స్వయం సేవక సంఘాలు, సీనియర్ సిటిజెన్, మున్సిపల్ సిబ్బంది తో కలిసి ర్యాలీలో పాల్గొన్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మరియు కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నగర పాలక సంస్థ పెద్దలు,కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహిళ నాయకురాళు ,,మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘట్కేసర్ కరెంట్ ఆఫీస్ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**ఘట్కేసర్ జూన్ 2 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్, డివిజన్, ఘట్కేసర్ సబ్ డివిజన్ కరెంట్ ఆఫీసులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏ డి ఈ విజయ్ కుమార్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ యశ్వంత్ రెడ్డి, సబ్ ఇంజనీర్ ప్రసన్నాంజనేయులు, కార్మిక సోదరులు మొక్క శ్రీనివాస్, హేమంత్, ముక్క వెంకటయ్య, రవి, బాలకృష్ణ, శివ, కరెంట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేదలకు గ్రామాలలో3సెంట్లు, పక్కాగృహాలు,సంక్షేమఫలాలు అందించాలి

## పెద్దవడుగూరు సీపీఐ మండలసమితి అద్వర్యంలో దర్నా



**నమస్తే హైదరాబాద్ :** ఈ కార్యక్రమములో సీపీఐ సీనీయర్ నాయకులు, వైసూర్యనారాయణరెడ్డి, వడుగూరునారాయణ,సీపీఐ మండలకార్యదర్శి వెంకటరాముడుయాదవ్ అద్వర్యంలో ఎమ్మార్వో కీ వినతిపత్రము ఇవ్వడముజరిగింది. ఈ సంధర్భంగా సీపీఐ మండలకార్యదర్శి వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ, గ్రామీణప్రాంతాలలోచాలామంది నిరు పేదలు ఇంటి స్థలాలు లేక ఓక్కోక ఇల్లులో రెండు మూడు కుటుంబాలు ఇరుకు గదులలోఅర్థికఇబ్బందులతో జీవనము చేసుకుంటు అవస్థలు పడుచున్నారు. ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చే నగదు మెత్తము సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం జీవించే అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలనిక్షేత్రస్థాయిలో ఇంటింటీకీ సచివాలయము సిబ్బంది పరిశీలననివేశన స్థలాలు,లేని వారిని పక్కాగృహాలురానివారినిగుర్తించిఆన్ లైన్ ఆర్జీలను నమోదుచేసి అర్హులంధరికీ న్యాయము చేయవలసిందిగాభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐవడుగూరుమండలసమితి ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈకార్యక్రమములో సీపీఐ మండలసహయ కార్యదర్శి, పోలారంగస్వామి, రంగనాయకులు, సుధాకరగౌడు,ఓబిరెడ్డి,ఆది నారాయణ,సుధాకరగౌడు,బికరామాంజినేయులు, గోవిందు, సుధాకరరెడ్డి, పెద్దనాగేంద్ర, రామయ్య,సి. నాగేంద్ర, ఒంనారాయణ,శంఖర వీరాంజినేయులు,రవిప్రసాద్ తదితరులుపాల్గోనడమైనది.

# తల్లికి వందనం రూ. 15,000




**నమస్తే హైదరాబాద్ :** తల్లికి వందనం'పథకాన్ని జూన్ నెలలోనే ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. తాజాగా ఈ పథకంపై మరో బిగ్ అప్డేట్ ఇచ్చింది. ఈ పథకం కింద విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 15,000 నగదు జమ చేయనుంది. ఈ మొత్తం పొందాలంటే విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాను ఆధార్ నంబర్తోపాటు ఎన్పీసీఐతో జూన్ 5 లోపు లింక్ చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఇందు కోసం పోస్టల్, సచివాలయ సిబ్బంది, బ్యాంకు అధికారులను సంప్రదించాలి.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భ దినోత్సవ వేడుకలు

## వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు నలజాల శ్రీనివాసరావు

నమస్తే హైదరాబాద్ : కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా దినోత్సవ సందర్భంగా సంఘం కార్యాలయం నందు సంఘం గౌర అధ్యక్షులు అయిన నలజాల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగరేసినారు. ఈ సందర్భంగ వారు పమాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, రైతులకు సంఘ సభ్యులకు మరియు యర్రవరం ,రామలక్ష్మీపురం, భీక్యా తండ రైతుల అందరికి శుభాకాంక్షలు తెలియజేసిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రరైతాంగం వ్యవసాయాన్ని ఒక పండుగ లాగ పని చేస్తూ దేశంలోని తెలంగాణ రాష్ట్ర ఓరి పండించే రాష్ట్రాలలో దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నదని ఆయన వ్యక్తం చేసినారు. రైతాంగానికి 24 గంటలు కరెంట్ ఉచితంగా ఇస్తూ ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేసి ఘనత గూడ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుంది. అదేవిధంగా రైతు భరోసా ఇస్తూ గింజను రైతుల నుండి కొనుగోలు చేస్తూ మద్దతు ధర చెల్లిస్తూ రైతాంగానికి ఎంతో ఈ తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం మేలు చేస్తూ ఉన్నదని ఆయన తెలిపారు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మ ప్రభుత్వం చేస్తూ ముందుకు పోతా ఉన్నదని తెలియజేసినారు. అదేవిధంగా మా సంఘ పరిధిలో ఇప్పటివరకు మా రైతులకు దగ్గర రెండు కోట్ల 80 లక్షల




రూపాయలు రుణమాఫీ జరిగిందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా రైతులకు సంఘ సభ్యులకు గోల్డ్ లోన్స్ తక్కువ వడ్డీ రేటుకు అందిస్తూ ఉన్నామని తెలియజేసినారు అదేవిధంగా రైతులు కావాల్సినటువంటి ఎరువుల విషయంలో ఎలాంటి కొరత లేకుండా మా సంఘ పరిధిలోని రైతులకు అందిస్తూ ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు. ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు రైతులకు చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం ఉధ్యక్షులు కొప్పుల సుబ్బాష్ రెడ్డి మరియు సంఘ డైరెక్టర్ మండాది శీను , అన్నెం రవీందర్ రెడ్డి, గుగులోతు రవి , వల్లెపు సుదర్శన్ సంఘ రైతులు సంఘ కార్యదర్శి హుస్సేన్ సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వ్యవసాయ మార్కెట్లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## అమరుల త్యాగం మరువలేనిది వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్





నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సమయంలో ఎంతోమంది యువకులు మేధావులు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేశారని ఎంతోమంది తీసుకున్నారు. వారి త్యాగఫలమే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోదాడ వ్యవసాయ మార్కెట్లో చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోరాడే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గడిచిన 10 సంవత్సరాల పాటు పాలించిన కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి రాష్ట్ర ప్రజల పైన అప్పుల భారం మోపెరన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ భవిష్యత్తు తరాల కోసం ఉపయోగపడే విధంగా పాలన కొనసాగిస్తుందన్నారు. కోదాడ హుజూర్ నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ఎక్కడ అవినీతి లేకుండా ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ప్రశాంతమైన వాతావరణం ప్రజల జీవించే విధంగా పాలన కొనసాగిస్తూ కోట్ల రూపాయలు వెచ్చించి రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్న ఘనత రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసారపురాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కి దక్కుతుందన్నారు. రైతులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బషీర్, గ్రేడ్ వన్ సెలక్షన్ సెక్రటరీ రాహుల్ పుల్లారెడ్డి, సత్యంబాబు మెంబర్స్ వీరబాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సూర్యం, శ్రీను, మనమ్మ, అకౌంటెంట్ శ్రీను, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సిసిఆర్సి పంట దృవీకరణ పత్రాలపై అవగాహన సదస్సు





నమస్తే హైదరాబాద్ : వేటపాలెం: వేటపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం తహసిల్దార్ పార్వతి మరియు డిప్యూటీ తాహసిల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వీఆర్వోలకు సిసిఆర్సి పంట ధ్రువీకరణ పత్రాలు పైన అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఇప్పటివరకు మండలంలో 65 మంది కౌలుదారు రైతులు మాత్రమే సిసిఆర్సి కార్డు పొందడం జరిగింది. కనుక ప్రతి రైతు సోదరుడు విధిగా కౌలు ద్రవీకరణ పత్రం పొందాలని మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్స్ మరియు రెవెన్యూ ఆఫీసర్స్ కలిసి గ్రామాల్లో కౌలు రైతులకు అవగాహన కల్పించాలని మరియు కౌలు రైతులకు విధిగా కౌలు ధ్రువీకరణ పత్రం అందించాలని వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ కోరడమైనది. అదే విధంగా ఆధార్ మిస్ మ్యాచ్ ఉన్నటువంటి ప్రతి రైతుని రెవెన్యూ రికార్డ్స్ నందు అప్డేట్ చేయడం వలన అన్నదాత సుఖీభవ పథకానికి రైతులు అర్హత సాధిస్తారు కనుక ప్రతి విఆర్ఓ లాండ్ డేటాని ఆధార్ తో లింక్ చేయాలని వ్యవసాయ అధికారి కోరడమైనది. ఈ సదస్సులో వేటపాలెం ఎమ్మార్వో మరియు డిప్యూటీ తహసిల్దార్ తో పాటు వీఆర్వోలు పాల్గొన్నారు.

# శ్రీ హిత పుట్టినరోజు న అన్నదానం

నమస్తే హైదరాబాద్ : తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం కొవ్వూరి వెంకట రెడ్డి సంధ్యా దేవి దంపతుల కుమార్తె శ్రీ హిత పుట్టినరోజు సందర్భంగా బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం నిర్వహించి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యవర్గం శ్రీ హిత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ హిత చే కేక్ కట్ చేయించి వృద్ధులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని శ్రీ హిత ను ఆశీర్వదించారు. వ్యాపార రీత్యా విజయవాడ లో ఉన్నా తమ కుమార్తె పుట్టినరోజు న సొంత గ్రామం లోని నిరుపేద వృద్ధులకు ఆకలి తీరుస్తున్న వెంకటరెడ్డి సంధ్యా దేవి దంపతులు అందరికి ఆదర్శంగా



నిలుస్తారని ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. చిన్నారి శ్రీ హిత కు ఆయన ఆశీస్సులు అందిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నమస్తే హైదరాబాద్ : చిలుకూరు మండలం రామాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 21 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించుకున్నారు..

ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకొని,
తమతో పాటుగా విద్యనభ్యసించి అకాల మరణం పొందిన కుక్కల గోపి కుటుంబానికి ప్రగాఢ సానుభూతితో సంతాపంతెలిపి
60 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు.

అదేవిధంగా గోపి ఇద్దరు పిల్లలకు ప్రతి సంవత్సరం, 5000 రూపాయలను తమ పదవ తరగతి పూర్తయ్యే వరకు చదువుల నిమిత్తం సహాయం చేస్తామని భరోసా ఇచ్చి 2004 ఎస్ఎస్సి బ్యాచ్ మానవత్వం చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాటి ఉపాధ్యాయులు సంగమేశ్వర వరప్రసాద్, ఇంగ్లీష్ మాస్టర్ శంకర్, గోదేశి రామారావు,పూర్వ విద్యార్థులు చేసిన ఈ సహాయాన్ని మెచ్చుకుంటూ తమ తోటి మిత్రుని కుటుంబం పట్ల పిల్లల పట్ల మానవత్వం చాటుకోవడం విశేషమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు అందరూ పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పలు వినోద కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించుకున్నారు.

# తనయుడు లేని లోటు తీరుస్తున్న కూతురు



నమస్తే హైదరాబాద్ : మాజీ సర్పంచ్ బూర ఆంజనేయులు మృతి బాధాకరం తనయుడు లేని లోటును తీరుస్తున్న కుతురుచిలుకూరు మండలం నారాయణపురం గ్రామం మాజీ సర్పంచ్ పిఏసిఎస్ చైర్మన్ బూర ఆంజనేయులు గుండెపోటుతో మృతి చెందారు.ఆయన మృతి పట్ల బంధువులు, నారాయణపురం ప్రజలు భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అంతిమయాత్ర లో పాల్గొన్నారు.

# రామకృష్ణా రెడ్డి వర్ధంతి సందర్బంగా అన్నదానం



నమస్తే హైదరాబాద్ : తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామస్తులు స్వర్గీయ మాచారం కుట్టయ్య వారి మనుమడు గొల్లల మామిడాడ పాటిమీద స్వర్గీయ వెలగల రామ కృష్ణా రెడ్డి వర్ధంతి సందర్బంగా కుటుంబ సభ్యులు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని రామకృష్ణా రెడ్డి ఆత్మ శాంతి కోరుతూ నివాళులు అర్పించారు. స్వర్గీయ రామ కృష్ణా రెడ్డి పై మమకారం, ప్రేమ తో ప్రతీ సంవత్సరం కుటుంబ సభ్యులు అన్నదానం చేస్తూ ఆయన జ్ఞాపకాలు గుర్తు చేసుకొంటున్నారు. ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి స్వర్గీయ రామకృష్ణా రెడ్డి ఆత్మ శాంతి కోరుతూ శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## దేశాయిపేట పంచాయతీ పరిధిలో ప్రజలకి యోగా అవగాహన సదస్సు

బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, ప్రతి రోజు ఉదయం 6:30 గంటల నుండి 7:30 గంటల వరకు వేటపాలెం మండలం దేశాయిపేట ఆవరణలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ప్రముఖ యోగా గురువులు ఈ శిక్షణను నిపుణంగా అందిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, దేశాయిపేట పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యం లో జరిగింది నాసిక వీరభద్రయ్య, భరత్, సాంబశివరావు, సయ్యద్ మాబు, సుబ్బారావు మరియు అనేక మంది స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. శిక్షణలో భాగంగా వివిధ యోగాసనాలను ప్రదర్శించి, ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కలిగిస్తున్నారు. శ్వాస వ్యాయామాలు, ధ్యానం మరియు శరీరాన్ని దృఢపరచే ఆసనాలపై ప్రత్యేక శ్రద్ధ ఇవ్వబడుతోంది. ఈ యోగా శిక్షణ వల్ల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పాటు కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.





## జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులైన 4 ఉత్తమ జాతీయ ర్యాంకులు

**నమస్తే హైదరాబాద్ :** జేఈఈ అడ్వాన్స్ – 2025 పరీక్ష ఫలితాలలో జాతీయ స్థాయిలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి,మెడికల్ అకాడమీవిద్యార్థులు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచారు.అత్యుత్తమంగా
పి.అశోక్ (1276), షేక్ జబీర్ సుల్తాన్ (2218), ఎ.విష్ణుప్రియ (2274),బి.హర్షిత (5765) లు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూవిద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉన్నతమైన విలువలతో కూడిన విద్య ను అందించేందుకు ఎల్లపుడూ కృషి చేస్తామని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ ఇస్తూ ఐఐటీలో సీట్లు సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను,కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా




అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్,ఇర్ఫాన్,పొన్నగంటి వెంకటరావు,తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మౌనిక స్టూడియోలో నూతన మినీ ప్రింటింగ్ మిషన్ ప్రారంభం! ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావ



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలో పామూరు రోడ్డు లో ఉన్న మౌనిక స్టూడియో, ఫ్లెక్స్ ప్రింటింగ్ 30 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మౌనిక స్టూడియో పక్కనే ఉన్న శ్రీ కోదండ రామాలయం లో జరిగిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. మౌనిక స్టూడియో లో నూతన మినీ ప్రింటింగ్ మిషన్ ను ఆయన ప్రారంభించారు, స్టూడియో వారు ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు ప్రజలందరి ఆదరాభిమానాలతో 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా ఖాతాదారులకు మంచి సేవలందిస్తూ, వారి ఆదరాభిమానాలు చూరగొంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. స్టూడియో యజమాని అశోక్ ను వారి కుటుంబ సభ్యులను అభినందించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కి నిర్వాహకులు మౌనిక స్టూడియో యజమాని ద్రోణాదుల అశోక్ ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి, చిత్రపటాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నార్నె రోశయ్య, జనిగర్ల నాగరాజు, ఉన్నం లక్ష్మీనరసింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసులు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్, విపిజి సుకుమార్ గుప్తా, చక్కా కేశవ, తెలుగు మహిళలు కల్లూరు శైలజ, మన్నం శైలజ, అల్లం సుమతి, కంసాని మయూరి తదితరులు పాల్గొన్నారు.

## చేపల చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు విష ప్రయోగం



**నమస్తే హైదరాబాద్ :** గుర్తు తెలియని వ్యక్తులు చాపల చెరువులో విష ప్రయోగం చేయడంతో రైతు నష్టపోయిన దుర్ఘటన చిలుకూరు మండలంలోని శీతల తండాకు చెందిన బానోతు కృష్ణ అనే రైతు మూడేళ్ల క్రితం ఉపాధి హామీ పథకంలో భాగంగా తన పొలంలో ముప్పైకుంటల మేర చేపల పెంపకాన్ని అనువుగా చెరువు ( కుంట) ఏర్పాటు చేసుకున్నాడు. ఈ కుంట ఆర్థికంగా అతనికి వెసులుబాటు కల్పించింది. ఏమైందో ఏమో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆకుంటలో క్రిమిసంహారక విష పూరిత మందులు చల్లారు. దాంతో ఒక్కొక్కటి సుమారు రెండు మూడు కిలోల బరువు తూగే సుమారు ఐదు టన్నుల మీర చేపలు మృత్యువాతకు గురయ్యాయి. ఈ చెరువు ఏర్పాటుకు ఉపాధి హామీతో పాటు తాను రూ. 3



లక్షల వెచ్చించానని అంటున్నారు. ఈ దుర్ఘటనతో తనకు ఆర్థికంగా నష్టం చేకూరిందని, తనకు న్యాయం చేయాలని కృష్ణా అధికారులను కోరారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసులను అభ్యర్థించారు. కృష్ణ ప్రస్తుతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారని, రాజకీయ కక్షలో భాగంగా ఈ దారుణానికి పాల్పడి ఉంటారని స్థానికులు, పలువురు, కుటుంబ సభ్యులు అంటున్నారు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదా రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ స్నేహలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్నేహలత మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎంతోమంది విద్యార్థుల బలిదానాలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని కోరుకున్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే వైద్య,విద్య రంగాలు అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో దేశం కోసం, రాష్ట్రం కోసం తమ వంతు కర్తవ్యం నిర్వర్తించాలన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులకు దేశభక్తిని అలవర్చుటం ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు అందరు పాటుపడాలన్నారు. తెలంగాణ పలు రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణ శక్తివంతమైన పర్యావరణ శక్తిని కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆశీస్సులతో మండల ప్రజలు సుఖ శాంతులతో ఉండాలి. –కీసర సంతోష్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** మోతె మండలం సర్వారం గ్రామంలో గ్రామ దేవత శ్రీ గంగా భవాని జాతర వేడుకల్లో పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించిన మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్,మాజీ సర్పంచి మేకల గురుకృష్ణ, మిక్కిలినేని పురుషోత్తం రావు, సర్వారం గ్రామ శాఖ అధ్యక్షులు నోముల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, నోముల మల్లేశం,మంకెన వీరయ్య, నల్లాల శ్రీను, గోధుల రమేష్, గంగమ్మ తల్లి భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు.



## జాన్ పహాడ్ అంగన్వాడి పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### అంగన్వాడి ఆయమ్మకు ఘనంగా సన్మానం






నమస్తే హైదరాబాద్ : నేడు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వసుంధర, నిర్మల లు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, తదుపరి తమ అంగన్వాడి పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న వట్టెపు మరియమ్మ కు శాలువతో ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలు బహుకరించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్, గ్రామ పెద్దలు ఎన్ వి సుబ్బారావు, హౌసింగ్ ఏఈ నాగరాజు, శ్రీకాంత్ శేషు ,మహిళ కాంగ్రెస్ జ్యోతి ,ఉమా, శేషగిరి, అల్లావుద్దీన్,సైనావలి,మల్లేష్,కూరపాటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు

## చిరస్మరణీయులు సూరారెడ్డి మునెమ్మ దంపతులు

నమస్తే హైదరాబాద్ :
తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ పెద్దలు స్వర్గీయ తేతల సూరా రెడ్డి మునెమ్మ దంపతుల జ్ఞాపకార్ధం వారి కుమారుడు తేతల అంజి రెడ్డి అలియాస్ ఇటుక బట్టి అంజి ఈ రోజు ఆది వారం బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద లకు మూడు పూటలా అన్నదానం జరిపి ఆకలి తీర్చారు.

ఒకప్పటి గ్రామ పెద్దలు స్వర్గీయ సూరా రెడ్డి ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిగా మంచి గుర్తింపు ఉండేది.ఆయన మాటకు గ్రామం లో గ్రామస్తులు ఎంతో విలువ ఇచ్చేవారు. భార్య భర్త లు ఇద్దరూ అందరికీ తలలో నాలికలా ఉండేవారు. ఈ రోజు వారి జ్ఞాపకార్ధం వారి కుమారుడు అంజి రెడ్డి జరుపుతున్న ఈ అన్నదానం అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది అని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి అన్నారు. పేదలకు ఆకలి తీర్చడం లో తృప్తి ఉందని ఈ సందర్భంగా అంజి రెడ్డి అన్నారు. పూర్వీకులను తలి దండ్రులను గుర్తు పెట్టుకొని వారి పేరుతో సేవా కార్యక్రమంలు జరుపడం అన్నది గొప్ప విషయం అని ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యవర్గం అంజి రెడ్డి ని అభినందించారు. ఈ సందర్భంగా స్వర్గీయ తేతల సూరా రెడ్డి మునెమ్మ దంపతుల ఆత్మ శాంతి కోరుతూ ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న నిరుపేదలు, వృద్ధులు అన్నదాత సుఖీభవ అని సూరా రెడ్డి మునెమ్మ దంపతుల ఆత్మ శాంతి కై ప్రార్ధన చేశారు.



## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో పాల్గొని తెలంగాణ తల్లి సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు

### పైలెట్ ప్రాజెక్టు కింద జాన్ పహాడ్ గ్రామాన్ని ఎంపిక చేసినందుకు మంత్రి ఉత్తమ్ కు ధన్యవాదాలు
### రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
### జాన్ పహాడ్ రామాలయం అభివృద్ధికి 10 లక్షల రూపాయల మంజూరుకు మంత్రి ఉత్తమ్ అంగీకారం

నమస్తే హైదరాబాద్ :
నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామ సచివాలయం లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపి నిధులు నీళు నియామకాల కోసం తెలంగాణ ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11 ఏళ్లు పూర్తిచేసుకుని 12వ సంవత్సరంలో అడుగుపెడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఆవేదనను అర్థం చేసుకొని ఎన్ని అవాంతరాలు ఎదురైనా లెక్కచేయకుండాప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు తిరిగి ప్రాణం పోస్తూ రాష్ట్ర భవిష్యత్తును పునర్నిర్మిస్తూ అన్ని రంగాలలో దేశానికి ఆదర్శంగా నిలిచేలా ప్రజా ప్రభుత్వం సరికొత్త విధానాలతో ముందుకు సాగుతుందని అన్నారు. అన్ని వర్గాలకు అన్ని రంగాలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని అన్నారు,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకంలో భాగంగా 200 యూనిట్ల విద్యుత్ పథకం అమలవుతుందనీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మరియు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన జాన్ పహాడ్ గ్రామం కల్మెట్ తండా, కొత్త తండా గ్రామాల్లో రుణమాఫీ 1,50,000 రూపాయలు ఉన్న వారందరికీ జరిగిందని, రెన్యువల్ చేయకుండావున్న వాళ్లు కూడా రెన్యువల్ చేసుకుంటే వారికి కూడా మాపి అవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం రాష్ట్రంలో అన్ని వర్గాల పేద వర్గాలకు, దళితులకు, గిరిజనులకు ,మైనార్టీ వర్గాలకు పేదలందరికీ ఉపయోగపడుతుందని గ్రామంలో290 రేషన్ కార్డులు కూడా మంజూరయ్యాయని కొత్తగా 58 మందికి ఓచర్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామని పేద ప్రజలందరూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారని, ఇటీవల రాజీవ్ యువ వికాస పథకము కూడా ఎంపిక చేసిన వారికి సమాచారం ఇవ్వడం జరిగిందని మనం చేసే కార్యక్రమాలు మండలంలో కాని, గ్రామాల్లో గాని కుల మత పార్టీ భేదాలు లేకుండా పథకాలు అందరికి అందేటట్టు చేస్తున్నామని రాబోయే ఆరు నెలల్లో ఎక్కడ సిసి రోడ్ అవసరం ఉన్న వేస్తామని జాన్ పహాడ్ గ్రామంలో చరిత్రలో నిలిచిపోయేది జానపాడు హైస్కూల్ రోడ్డు నుంచి కృష్ణా నది పంప్ హౌస్ వరకు18 అడుగుల వెడల్పు ఉన్న తారు రోడ్డును మంత్రిగారి మంజూరు చేశారని ఈ రోడ్డు వ్యవసాయ కూలీలు గాని రైతులకు గాని అందరికీ ఉపయోగపడుతుందని గతంలో వర్షాలు వచ్చినప్పుడు చాలా ఇబ్బంది పడ్డామని





సుమారు 4 కోట్ల వ్యయంతో ఈ రోడ్డు వేస్తున్నారని అన్నారు, కొత్త కుంట నుండి రెండు కిలోమీటర్ల వరకు మట్టి రోడ్డు వేస్తున్నామని, హిందూ స్మశాన వాటికకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది, జాన్ పహాడ్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఇందిరమ్మ ఇల్లు కూడా 237 ఇల్లు వచ్చాయని ఇంకా రాని వారికి కూడా వస్తాయని వారేం భయపడాల్సిన అవసరం లేదని వారు అన్నారు,జానపహాడ్ రామాలయం అభివృద్ధికి రూ 10 లక్షలు మంజూరు కు మంత్రి గారు అంగీకారం తెలిపారని, ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పలు రకాల అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని మంత్రి గారి ఆశీస్సులతో అన్ని వర్గాల వారికి కావలసిన పనులన్నీ చేసుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్ హౌసింగ్ ఏఈ నాగరాజు మహిళా కాంగ్రెస్ జ్యోతి కే శ్రీనివాసరావు అంబటి శేషు, చంటి, మల్లేష్, కూరపాటి కోటయ్య, శేషగిరిరావు, నాగేల్ల సైదయ్య, అంగన్వాడి టీచర్లు వసుంధర, నిర్మల, ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి, అల్లావుద్దీన్, శేఖర్, రామ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నమస్తే హైదరాబాద్ :
నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి మరియు మండల అధ్యక్షుడు చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు పట్టణ ప్రధాన రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి కేసిరెడ్డి శోభా రెడ్డి ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో యువత పెద్ద ఎత్తున ప్రాణాలను సైతం అర్పించిన అమరవీరులు ఎందరో ఉన్నారు . మలిదశ ఉద్యమంలో శ్రీకాంతా చారి వేణుగోపాల్ రెడ్డి లాంటివారు ఒంటిమీద మంటలతో కాలుతూ జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ స్వరాష్ట్ర సాధన ఎంత ముఖ్యమైనదో దేశమంతా తెలిసేలా చేశారు. అంతేకాకుండా ఆనాడు పార్లమెంట్ లో బిల్లు పెట్టడానికి సుష్మా స్వరాజ్ కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి తెలంగాణ స్వరాష్ట్ర ఆవశ్యకతను గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటుకు గాను భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని వారి పోరాటం చిరస్మరణీయం. అందుకే ఆమెను తెలంగాణ చిన్నమ్మ అనిపించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, పార్ధన బోయిన విజయ్ కుమార్ యాదవ్, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జూలూరు అశోక్, కాంపెల్లి నారాయణరెడ్డి ఎడ్ల నాగమణి బైరెడ్డి భక్కిరెడ్డి, అంబటి నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, దిద్దకుంట్ల విజయ్ రెడ్డి కార్యదర్శులు బుస్సా విమల, పొలిశెట్టి కిరణ్, శక్తి కేంద్ర ఇన్చార్జి బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల జగతయ, నందిపాటి హిందూజా, సీనియర్ నాయకులు పారేపల్లి అశోక్, మెట్టు మధు, తాళ్లూరి రమేష్, నాయకులు సతీష్,



కృష్ణవేణి, దేవి రెడ్డి నాగిరెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే 2 రోజులు వాతావరణం ఇలా.. తెలుగు రాష్ట్రాల వెదర్ రిపోర్ట్ ఇదిగో

మండు వేసవిలో ముంచెత్తిన వానలు ఒక్కసారిగా వాతావరణాన్ని కూల్‌గా మార్చేశాయి. నైరుతి రుతుపవనాల రాకతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ(సోమవారం) అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందంది. ఇక తెలంగాణ వెదర్ విషయానికొస్తే.. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం గరిష్టంగా నల్గొండలో 39.5 డిగ్రీలు, కనిష్టంగా మహబూబ్‌నగర్‌లో 33.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..